తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
28-06-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 305 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

# దూకుడు

## ప్లస్సా.. మైనస్సా...



దూకుడు కొన్నిసార్లు సక్సెస్ ఫార్ములా అవుతుంది. మరికొన్ని సార్లు పెద్ద దెబ్బే తగిలేలా చేస్తోంది. రాజకీయ రంగంలో కూడా అంతే. దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి. కొన్ని సార్లు ఆ దూకుడు నిర్ణయాలే ప్రత్యర్థులకు అస్త్రాలుగా మారతాయి. ఇక తెలంగాణ పాలిటిక్స్ విషయాలకు వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత. ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది.

2 లో



## నా మిత్రుడు చంద్రబాబు కలిసి పనిచేస్తాం

జయభేరి, ఢిల్లీ:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలుగుదేశం పార్టీ ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. స్నేహితుడు చంద్రబాబు నాయకత్వంలో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ టీడీపీ, బీజేపీలు కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు. దేశ ప్రగతితోపాటు ఏపీ అభివృద్ధికి సాధ్యమైన మేరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పష్టం చేశారు. కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు నరేంద్ర మోదీని కలిసిన వారిలో ఉన్నారు. మరోవైపు ఈరోజు లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓం బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్‌తో పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. దీనికి టీడీపీ ఎంపీలు మద్దతు తెలిపారు.



హిందూ ధర్మ రక్షణ, ధర్మ ప్రచారం, వేద విద్య.. ఇవీ అధ్యాత్మిక పీఠాల కర్తవ్యం.. శారదా పీఠం కూడా ఇందుకు అతీతం కాదు.. కానీ ప్రస్తుతం ఈ పీఠం పెద్దల్లో అధ్యాత్మిక భావన కంటే వాణిజ్యకోణాలే ఎక్కువ కనిపిస్తున్నాయన్న ఆరోపణలు మొదలయ్యాయి.

2 లో

## స్వరూపుడి లీలలు.. ఇంతింత కాదయా

## మారుతున్న రైతు భరోసా

- సగం మందికే పెట్టుబడి



జయభేరి, హైదరాబాద్, జూన్ 27:

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలైంది. పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే గత ప్రభుత్వం లా కాకుండా ఈసారి అర్హులకే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈమేరకు

...మిగతాది 2 లో



2 లో

## తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యంగా...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన
- నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ
- జాతీయ రహదారులు, వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారం పై దృష్టి
- లోక్‌సభలో ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరు
- సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి

## కదులుతోన్నా.. గొర్రెల డొంక




2 లో




...మిగతాది 2 లో

## ఎల్కే ఆడ్వానీకి అస్వస్థత

- ఏయిమ్స్ ఆస్పత్రికి తరలింపు



జయభేరి, న్యూఢిల్లీ:

బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్కే ఆడ్వానీ అస్వస్థతకు గురయ్యారు. దాంతో అయనను బుధవారం రాత్రి హుటాహుటిన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందనీ, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. 96ఏళ్ల ఆడ్వానీ కి యూరాలజీ విభాగానికి చెందిన వైద్యులు చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆసుపత్రి అధికారులు,అద్వానీ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి అద్వానీ ఆరోగ్య పరిస్థితిని కనుక్కున్నారు.



## ఉజ్జయని మహాకాళి బోనాలపై సమీక్ష

జయభేరి, సికింద్రాబాద్:

ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హజరయ్యారు. జులై 21, 22 వ తేదిన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు, రంగం జరగనున్నాయి. వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు మంత్రి ఆదేశించారు. కేవలం ముఖ్యమంత్రి, గవర్నర్, కేంద్ర మంత్రి మినహా కార్లకు లోనికి అనుమతి లేదు. జేమ్స్ స్ట్రీట్ ప్రధాన రోడ్డు వద్దనే వీఐపి ల కార్లు నిలిపి అక్కడి నుండి నడుచుకుంటూ దర్శనానికి రావాలి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే ఈ నిర్ణయమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మహంకాళి..డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత...నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ ..ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ..కార్పొరేటర్స్... చీర సూచిత్ర... కొంతం దీపిక పాల్గొన్నారు...



## ప్రపంచ వృద్ధిలో భారత్ 15 శాతం

- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రసంగం

జయభేరి, న్యూ ఢిల్లీ జూన్ 27:

ప్రపంచ వృద్ధిలో భారత్ 15 శాతం భాగస్వామ్యం అవుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ తెలిపారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రసంగించారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు. ఆర్థిక భరోసా కోసం నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని, చిన్న, సన్నకారు రైతుల కోసం పిఎం సమ్మాన్ నిధి తీసుకొచ్చామని, ప్రజా సంక్షేమ కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చామని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని, ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని, ప్రపంచ వ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులను అందిస్తోందన్నారు.కరోనాలాంటి కష్టకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఆయుష్మాన్ భారత్ తో దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా రోడ్ల విస్తరణ జరుగుతోందని, పౌరవిమానయాన రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామని, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని, పదేళ్లుగా అభివృద్ధి కోసం కేంద్రం పని చేస్తోందని ద్రౌపది ప్రశంసించారు. భారత ఎన్నికలపై ప్రపంచమంతా చర్చ జరిగిందని, 2024 సార్వత్రిక ఎన్నికల ఎంతో ప్రత్యేకమైని, జమ్ము కశ్మీర్‌లో పెద్ద ఎత్తున ప్రజలు ఓటేశారని కొనియాడారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ ప్రయోజనాలే..

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుంబిగించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. గడిచిన నాలుగు రోజుల్లో నలుగురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కలుస్తున్నారు. హైదరాబాద్‌లో రక్షణ భూముల బదలాయింపు, రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఇళ్ల నిర్మాణం, నగరాల్లోని పెండింగ్ పనుల పూర్తి, వైద్యారోగ్య శాఖ బకాయిల మంజూరు విషయమై కేంద్ర మంత్రులతో సమావేశమై వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## దూకుడు..

దూకుడు కొన్నిసార్లు సక్సెస్ ఫార్ములా అవుతుంది. మరికొన్ని సార్లు పెద్ద దెబ్బే తగిలేలా చేస్తోంది. రాజకీయ రంగంలో కూడా అంతే. దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి. కొన్ని సార్లు ఆ దూకుడు నిర్ణయాలే ప్రత్యర్థులకు అస్త్రాలుగా మారతాయి. ఇక తెలంగాణ పాలిటిక్స్ విషయాలకు వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత. ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది.ప్రతిపక్షంలో ఏ పార్టీ అయినా, లేదా పొలిటికల్ లీడర్ అయినా దూకుడుగా ప్రభుత్వం మీదకి వెళ్లడం వల్లే ప్రజల్లో ఓ ఇమేజ్ బిల్డ్ అవుతుంది. కాని అధికారం పక్షంలో ఉన్న వారికి మాత్రం చట్టం, నిబంధనలు, ప్రజల మూడ్ వంటివి ఆ దూకుడుకు ప్రతిబంధకాలు. ఆచి తూచి నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి అధికారంలో ఉన్న వారిది. అయితే ప్రతిపక్షంలో చేసినట్లే ఇప్పుడు పాలనాపరంగాను,రాజకీయంగాను చేస్తేమాత్రం ఎదురు దెబ్బలు తప్పవు. ప్రతిపక్షంలో ఉన్న దూకుడు స్వభావమే ఇప్పుడు రేవంత్ రెడ్డిని దెబ్బ తీస్తోందా అంటే అవుననే చెప్పాలి. అందుకు రెండు ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఒకటి పాలన పరమైనది, అయితే రెండోది పార్టీ రాజకీయానికి సంబంధించినది. పాలనా పరమైన విషయానికి వస్తే.. రాష్ట్ర చిహ్నంలో మార్పు. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేపట్టాలని రేవంత్ రెడ్డి తీసుకున్న దూకుడు నిర్ణయంపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్రంగా చర్చ సాగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ వంటివి తొలగిస్తారన్న ప్రచారం జరిగింది. ఇవి రాజకరికపు ఆనవాళ్లు అన్న వ్యాఖ్యలు అధికార పక్షం నుండి వినపడ్డాయి. కాని కాకతీయుల వైభవం, చార్మినార్ సింబల్ అనేది తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశం. వీటిని తొలగిస్తారన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ నేతలు చక్కగా వాడుకున్నారు. ప్రజల్లో కూడా కొంత భావోద్వేగం బయపడింది. దీంతో సర్దుకున్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై శాసన సభలో అన్ని పార్టీలతో చర్చించి ఓ నిర్ణయానకి వస్తానని చెప్పి రాష్ట్ర చిహ్నం మార్పును పక్కన పెట్టారు. అంటే ప్రజలను తన ఆలోచన ప్రకారం సిద్దం చేయకుండా భావోద్వేగమైన అంశాల్లో ఒకేసారి మార్పులు చేపడితే వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి కొంత ఆలస్యంగా గ్రహించారు. దూకుడుగా నిర్ణయం తీసుకోవాలనుకున్నా... ఇది ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన విషయమని పాక్షికంగా మార్పు నిర్ణయాన్ని పక్కన పెట్టారు. ఇక ఇప్పుడు రాజకీయంగా చూస్తే... జీవన్ రెడ్డి వ్యవహారం రేవంత్ రెడ్డి దూకుడు నిర్ణయానికి మరో ఉదాహరణ. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రాజకీయంగా కాంగ్రెస్ తీవ్ర దుస్థితిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ కు పెద్ద పెద్ద నేతలే కారెక్కేసారు. కాని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కేసీఆర్ ఆహ్వానించినా పార్టీలో చేరనని, సున్నితంగా తిరస్కరించారు. ఆ సమయంలో జీవన్ రెడ్డి సీనియర్ లీడర్ గా తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీలోను సీనియర్. అధిష్టానానికి విధేయుడు. సౌమ్యుడు. అంతేకాదు ఎలాంటి మరకలు లేని వ్యక్తిత్వం. అలాంటి లీడర్ కు తెలియకుండా.. తనపై పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను రేవంత్ గుట్టు చప్పుడు కాకుండ పార్టీలోకి తీసుకురావడం ఇప్పుడు కాంగ్రెస్ లో చర్చాంశనీయంగా మారింది.సాధారణంగా పార్టీలో ఎవరైనా కొత్తగా చేరాలంటే ఏ జిల్లా నేత అయితే చేరతారో.... ఆ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తారు. ఆ చేరే నాయకుడి వల్ల రాజకీయంగా జిల్లాలో చూపే ప్రభావాన్ని అంచనా వేస్తారు. స్వంత పార్టీ నేతల ఇబ్బందులపైన చర్చించాకే... కొత్త లీడర్ ను చేర్చుకుంటారు. లేదంటే జిల్లాలో ముఖ్యమైన సీనియర్ లీడర్ తో అయినా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. అలాంటిది ఏకపక్షంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ను పార్టీలోకి తీసుకోవడం ఓ దూకుడు నిర్ణయంగానే చెప్పాలి. ఈ నిర్ణయంతో కినుక వహించిన జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. తనకు తెలియకుండా సంజయ్ కుమార్ ను ఎలా పార్టీలో చేర్చుకుంటారని అసమ్మతి గళం విప్పారు. దీంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఆయనతో చర్చించి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పార్టీ లైన్ ఇది కాదని సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి కొంత ధిక్కార స్వరం వినిపించడం జరిగింది.ఈ వ్యవహారం టీ కప్పులో తుపానుగా ఉంటుందా.. లేక రాజకీయ తుపానుగా రానున్న రోజుల్లో దారి తీస్తుందా వేచి చూడాలి. సీఎం సీటుకు తనతో పాటు పోటీ పడిన నేతలతో పోల్చితే.. రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించారనడంలో సందేహం లేదు. ఆ కారణంగానే సీనియర్లు కాదని, మంత్రి పదవి చేపట్టని రేవంత్ రెడ్డిని ఏకంగా కాంగ్రెస్ అధిష్టానం సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు. ఇప్పుడు అదే దూకుడు తనకు మేలు చేస్తుందా.. లేదా రాజకీయంగా కీడు చేస్తుందా అన్నది మాత్రం రానున్న రోజుల్లో అర్థం అవుతుంది. జాతీయ పార్టీల కోణం నుండి చూస్తే... స్టీరింగ్ మన చేతిలో ఉన్నా... అధిష్టానం డైరెక్షన్ లోనే బండి నడపాల్సి ఉంటుంది. ఇది రేవంత్ రెడ్డికి తెలియనిదేమి కాదు. కాని ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాతే దాని ఫలితాలే... మన పని తీరుకు గీటు రాయిగా నిలుస్తాయి. తీసుకున్న నిర్ణయం దూకుడుతనంతో తీసుకున్నారా... లేదా ఆలోచించి తీసుకున్నారా అని. చూద్దాం రానున్న రోజుల్లో ఈ దూకుడు మరిన్ని విజయాలను రేవంత్ రెడ్డికి అందిస్తుందా... లేక బ్రేక్ వేస్తుందా అన్నది తేలాలంటే మాత్రం కొంతకాలం వేచి చూడాల్సిందే.

## మారుతున్న రైతు భరోసా

మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు..ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకమైనా అర్హులకు అందినప్పుడే దాని ఉద్దేశం నెరవేరుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ అందించింది. దీంతో ఈ నిధులు పక్కదారి పట్టాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు, కొండలు, గుట్టలకు కూడా రైతుబంధు సాయం అందింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఈసారి అర్హులకే రైతుబంధు అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. పూర్త పారదర్శకంగా రైతుభరోసా స్కీమ్ అమలు చేస్తామని తెలిపింది.రైతుభరోసా అందించేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా సాగుభూమి వివరాలు సేకరిస్తోంది. రియల్ ఎస్టేట్ భూములు ఎన్ని ఉన్నాయి.. కొండలు, గుట్టలు ఎన్ని ఉన్నాయి. సాగులో లేని దేవాలయ భూములు, వక్ఫ్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి అనే వివరాలు మూడు రోజుల్లో ఇవ్వాలని వ్యవసాయాధికారులకు సూచించింది.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఏటా రూ.10 వేల చొప్పున చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు అర్హులను ఎంపిక చేస్తోంది. ఇదే సమయంలో కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని తెలిపింది. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. అయితే ఈ స్కీం ఇంకా అమలు కాలేదు. ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా కింద రైతులకు మాత్రమే సాయం అందించే అవకాశం ఉంది. ఈ క్రమంలో అనర్హులను తొలగించి రైతు భరోసా సాయం అందించేందుకు కసరత్తు చేస్తోంది.రైతు భరోసా కొత్త మార్గదర్శకాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, ప్రజాప్రతినిధులు, బడా వ్యాపార వేత్తలకు పెట్టుబడి సాయం అందదు. బీడుభూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ పథకం వర్తించదు. దీంతో ప్రభుత్వానికి భారీగా నిధులు మిగులాయని సీఎం భావిస్తున్నారు. ఇక రైతుభరోసాను 5 ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి మాత్రమే వర్తింపజేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిని బీఆర్ఎస్ తప్పు పడుతోంది. కానీ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకారం..రైతు భరోసా 10 ఎకరాలలోపు వారికే ఇవ్వాలని చాలా మంది రైతులు సూచించారు. ఈ నేపథ్యంలో అధికారికంగా మార్గదర్శకాలను వారం పది రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

# స్వరూపుడి లీలలు.. ఇంతింత కాదయా

**✍ జయభేరి, విశాఖపట్టణం, జూన్ 27:**

హిందూ ధర్మ రక్షణ, ధర్మ ప్రచారం, వేద విద్య.. ఇవీ అధ్యాత్మిక పీఠాల కర్తవ్యం.. శారదా పీఠం కూడా ఇందుకు అతీతం కాదు.. కానీ ప్రస్తుతం ఈ పీఠం పెద్దల్లో అధ్యాత్మిక భావన కంటే వాణిజ్యకోణాలే ఎక్కువ కనిపిస్తున్నాయన్న ఆరోపణలు మొదలయ్యాయి. గత ప్రభుత్వ పెద్దలను అడ్డుగా పెట్టుకొని దేవుడి పేరు చెప్పుకొని అక్రమార్జన చేశారన్న ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇంతకీ ఏంటీ శారదపీఠం కథ.. ? వారిపై వస్తున్న ఆరోపణలేంటి?స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి.. విశాఖ శారదాపీఠం అధిపతి.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ వెలుగు వెలిగిన స్వామిజీ.. స్వరూపానందేంద్ర.. అయితే ఆ సమయంలో ఎంత పేరు వచ్చిందో.. ఇప్పుడు అంతకంటే ఎక్కువ వివాదాలను ఎదుర్కొంటున్నారు. కారణం ఆ పీఠం దక్కించుకున్న భూములు.. వారికున్న పొలిటికల్ లింక్స్.. ఇంతకీ వివాదం ఏంటంటే.. వైసీపీ హయాంలో శారదా పీఠానికి ప్రభుత్వం భారీగా భూములు కేటాయించింది. విశాఖలో వేద పాఠశాల ఏర్పాటు కోసం శారదాపీఠం భూమిని కోరింది.



కోరింది స్వరూపానందేంద్ర.. అధికారంలో ఉంది శిష్యుడు జగన్.. ఇంకేముంది ఎకరం మూడు కోట్లు విలువ చేసే భూమిని కేవలం లక్ష రూపాయల చొప్పున 15 ఎకరాల భూమిని కేటాయించింది. అంటే 45 కోట్ల విలువైన భూమిని.. 15 లక్షలకు కేటాయించింది. భీమిలి బీచ్‌కి సమీపంలోని సర్వే నెంబరు 102,103లో ఈ 15 ఎకరాల భూమి ఉంది. ఇక్కడి వరకు బాగానే ఉంది. స్వామి స్వరూపానంద సరస్వతికి మేలు చేయడం కోసం 15 ఎకరాల భూమికి సమీపంలో VMRDAకు 50 ఎకరాలు కేటాయించింది ప్రభుత్వం.. ఆ 50 ఎకరాల భూమి అభివృద్ధి పేరుతో శారదాపీఠానికి కేటాయించిన భూమికి సమీపంగా రోడ్లు డెవలప్ కూడా చేశారు. అంటే ఇన్‌డైరెక్ట్‌గా VMRDA నిధులతో శారదాపీఠం స్వామివారికి ప్రత్యేక రోడ్లు.. మౌలిక వసతులు కల్పించింది జగన్ ప్రభుత్వం. మరి ఈ కేటాయింపులు అక్కడితో ఆగిపోయాయా? లేదు.. భీమిలిలో సముద్ర సమీపంలో ఒకచోట.. అమరావతిలో యాగం చేసిన ప్రదేశానికి సమీపంలో మరోచోట.. ప్రకాశం జిల్లాలో ఇంకోచోట.. తిరుపతి, తిరుమలలో రెండు చోట్ల భూములను కేటాయించింది జగన్ ప్రభుత్వం. సో మొత్తంగా చూసుకుంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకుంది శారదాపీఠం.ఇక తిరుమల విషయానికి వద్దాం.. తిరుమలలో ధర్మపరిరక్షణ పేరుతో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపడుతుంది శారదాపీఠం.. అయితే ఈ నిర్మాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తుందన్నది ఆరోపణలు. వడ్డించేవాడు మనవాడైతే.. పంక్తిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదన్నట్టుగా.. ఇన్నాళ్లు ఈ అక్రమాలను చూసి కూడా చూడనట్టుగా వదిలేసింది తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు పెద్దలు.. ఏ బ్లాక్‌లో నిర్మాణాలకు పర్మిషన్ తీసుకున్నది నాలుగు అంతస్తులకు నిర్మించింది ఐదు అంతస్థులు.

ఇదే విషయంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు తిరుమల క్షేత్ర రక్షణ సమితి అధ్యక్షుడు ఓంకార్.. హైకోర్టు పిటిషన్‌పై విచారణ చేసి కమిషన్ ఏర్పాటు చేయడం.. ఆ కమిషన్ విచారణ చేపట్టడం.. ఆ విచారణలో అక్రమాలు బయటపడటం.. ఇలా వరుసగా జరిగిపోయాయి.

అసలు ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించడం ఓ తప్పైతే.. ఊట కాలువను పూడ్చించి మఠము వెనుక రహదారి వైపు నిర్మించడం మరో తప్పు.. ఇదీ తిరుమల కథ.విశాఖలో గత ప్రభుత్వంలో ఇచ్చిన విలువైన భూములను కొత్త ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కోట్ల విలువైన భూములను స్వామిజీకి ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. అయితే.. ప్రభుత్వం ఇచ్చిన భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలి.. అదే మా డిమాండ్ అంటూ క్లియర్ కట్‌గా చెప్తున్నారు. అసలు శారదపీఠం ఆస్తులు ఈ ఐదేళ్లలో ఎందుకు గణనీయంగా పెరిగాయి? ఎలా పెరిగాయి? దీని వెనకున్నది ఎవరు? అనేది తేల్చాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. మొత్తంగా చూసుకుంటే శారదాపీఠం ఇప్పుడు వివాదాలకు కేరాఫ్‌గా మారింది. మరి ప్రభుత్వం వీటిపై ఫోకస్ చేస్తుందా? త్వరలోనే విచారణ జరిపి.. ఇచ్చిన భూములను వెనక్కి తీసుకుంటుందా? ఈ ప్రశ్నలకు సమాధానం త్వరలోనే రానుంది.



# స్వర్ణగిరి కి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

**✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 27:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవలే ప్రారంభమైన స్వర్ణగిరి ఆలయానికి గత కొన్ని రోజులుగా భక్తులు పోటెత్తుతున్నారు. యాదగిరిగుట్ట ఆలయానికి వెళ్లే భక్తులంతా ఈ ఆలయాన్ని పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్నారు.ఇక వీకెండ్,సెలవు దినాల్లో అయితే విపరీతంగా రద్దీ ఉంటుంది. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ ఆలయానికి దర్శనానికి వస్తూ ఉండగా.....హైదరాబాద్ నగరం నుంచి ఎక్కువగా భక్తులు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే భక్తులకు తెలంగాణ ఆర్టీసీ సంస్థ గుడ్ న్యూస్ తెలిపింది. హైదరాబాద్ నుంచి స్వర్ణగిరి అలాయనికి ప్రత్యేక బస్సులు నడపాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. అయితే నేటి నుంచే ఈ ప్రత్యేక సర్వీస్ బస్సులు భక్తులకు అందుబాటులో ఉండనున్నాయి అని గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.జేబీఎస్ బస్ స్టేషన్ నుంచి రెండు ఈ మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసి బస్సులను ఆలయానికి నడపనునట్టు అధికారులు తెలిపారు. ఈ బస్సులు ప్రతీ రోజూ ఉదయం 7,8 గంటలకు జేబీఎస్ బస్ స్టేషన్ నుంచి బయల్దేరి స్వర్ణగిరి ఆలయానికి చేరుకుంటాయి. ఇక మధ్యాహ్నం 2:50,3:50 గంటలకు తిరిగి ఆలయాం నుంచి హైదరాబాద్ బయలుదేరుతాయి. ఇక ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి ఆ ఆలయానికి ప్రతిరోజూ ఉదయం 7:30,8:30,10:30,11:35 గంటలకు అలాగే మధ్యాహ్నం 3:20 గంటలకు, సాయంత్రం 4:20,6:25,7:25 గంటలకు భక్తులకు అందుబాటులో ఉండనున్నాయి. స్వర్ణగిరి ఆలయం నుంచి జేబియస్ బస్ స్టేషన్ కు మధ్యాహ్నం 12:10,1:10 గంటలకు అలాగే రాత్రి 8,9 గంటలకు బస్సులు అందుబాటులో ఉండనున్నాయి.

ఆలయం నుంచి తిరిగి ఉప్పల్ క్రాస్ రోడ్స్ సాయంత్రం 4:45,5:45 గంటలకు అందుబాటులో ఉండనున్నాయి. ఇక టికెట్ ధరల విషయానికి వస్తే జేబీఎస్ నుంచి వెళ్లే బస్సులో ఒక్కొకరికి టికెట్ ధర రూ.100, ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్లే బస్సులో రూ.80 గా అధికారులు నిర్ణయించారు.

# గొర్రెల డొంక కదులుతోంది..



**✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 27:**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గొర్రెల పథకం కుంభకోణానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఓఎస్టీగా వ్యవహరించిన కళ్యాణ్ కుమార్ ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసును మరింత లోతుగుగా దర్యాప్తు చేపట్టిన అధికారులకు విస్తుపోయే వాస్తవాలు తెలుసుకున్నట్టు సమాచారం.బీఆర్ఎస్ హయాంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓఎస్టీగా పనిచేశాడు గుండమరాజు కళ్యాణ్ కుమార్. ఇతను మీడియేటర్ల ద్వారా తన సన్నిహితుల బ్యాంకు ఖాతాలకు లంచం సొమ్మును బదిలీ చేయించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. తెలంగాణ వ్యాప్తంగా షీప్ రియరింగ్ డిస్ట్రిబ్యూషన్ పథకాన్ని పర్యవేక్షించిన కళ్యాణ్ కుమార్‌తో పాటు మరికొందరు అనధికారికంగా ఒక్కో యూనిట్‌కు రూ.2 వేల చొప్పున లబ్ది పొందినట్లు దర్యాప్తులో తేలింది. సంబంధిత సొమ్మును మీడియేటర్ల నుంచి తన సన్నిహితుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్న విషయాన్ని ఏసీబీ వెలిబుచ్చింది. నగదు బదిలీ అయిన రోజు జరిగిన ఫోన్ సంభాషణలను రికార్డు చేయడం ద్వారా కీలక ఆధారాలను ఏసీబీ అధికారులు గుర్తించారు.గొర్రెల పథకంలో రామరాజు అనే వ్యక్తి దాదాపు 380 యూనిట్లను సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఈ క్రమంలోనే రామరాజు వద్ద పని చేసిన వినయ్‌కి చెందిన బ్యాంకు ఖాతాను ఏసీబీ అధికారులు పరిశీలించారు. గతేడాది నవంబర్ 4న మధ్యాహ్నం 1.47 గంటల సమయంలో వినయ్‌కు రామరాజు ఫోన్ చేసినట్లు తేలింది. రెండు ఫోన్ నెంబర్లను సమకూర్చి వాటికి నగదు బదిలీ చేయాలని వినయ్‌కు సూచించినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే వినయ్ బ్యాంక్ ఖాతా ద్వారా పశుసంవర్ధక శాఖలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి ఫోన్ నెంబర్ ఆన్‌లైన్‌లో 50 వేలు బదిలీ చేసినట్లు గుర్తించారు. అలాగే, కళ్యాణ్ సన్నిహితుడి భార్య ఖాతాకు 2 లక్షలు బదిలీ చేసినట్లు వెల్లడైంది. నగదు బదిలీ జరిగిన రోజు సదరు సన్నిహితుడు ఉదయం 10.59 గంటలకు కళ్యాణ్ కుమార్‌కు ఫోన్ చేసినట్లు తేలింది. కళ్యాణ్ రెగ్యులర్‌గా మహిళా ఉద్యోగితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుసుకున్నారు అధికారులు.వినయ్, రామరాజు నుంచి మహిళా ఉద్యోగికి ఎలాంటి ఫోన్ కాల్స్ లేవు. గొర్రెలను సమకూర్చడంలో కీలకంగా వ్యవహరించిన రామరాజు నుంచి కళ్యాణ్‌కు అనధికారికంగా నగదు సమకూరినట్లు అధికారులు గుర్తించారు. రామరాజు తన ఉద్యోగి వినయ్ ద్వారా కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉన్న మహిళా ఉద్యోగి ఖాతాకు నగదు బదిలీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. అదే రోజు మహిళా ఉద్యోగికి కళ్యాణ్ కుమార్ రెండుసార్లు ఫోన్ చేయగా, ఆమె మరో రెండు సార్లు ఫోన్ చేసినట్లు గుర్తించారు. అలాగే, కళ్యాణ్ కూమార్ సీఆర్డీఏ విశ్లేషించగా మహిళా ఉద్యోగి నుంచి 1894 ఇన్‌కమింగ్ కాల్స్ ఉన్నట్లు, కళ్యాణ్ నుంచి మహిళా ఉద్యోగికి 1311 ఔట్ గోయింగ్ కాల్స్ ఉన్నట్లు వెల్లడైంది.రామరాజు డ్రైవర్ నుంచి 161 సీఆర్పీసీ కింద ఏసీబీ వాంగ్మూలం సేకరించింది. ఈ క్రమంలో రామరాజు తరచూ కళ్యాణ్ కుమార్‌ను కలిసేవాడని తేలింది. అలాంటి సమయాల్లో రామరాజు నగదు రూపంలో కళ్యాణ్‌కు డబ్బు ముట్టజెప్పేవాడని గుర్తించారు. రామరాజుతోపాటు ఇదే కేసులో ప్రధాన నిందితుడు మొహిదుద్దీన్ లాంటి మరికొందరు దళారులు బృందంగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల యూనిట్లను సరఫరా చేసినట్లు గుర్తించారు. ఇలాంటి వారితోనే కళ్యాణ్ దందా నడిపించినట్లు అధికారులు గుర్తించారు. ఈ బృందం క్షేత్ర, జిల్లా, రాష్ట్రస్థాయిలో అధికారులతోపాటు కీలక ప్రజాప్రతినిధులకు స్థాయిలవారీగా లంచాలు ముట్టజెప్పినట్లు వెల్లడైంది. ఒక్కో యూనిట్‌కు 2 వేల రూపాయల చొప్పున కళ్యాణ్ సహా మరికొందరు లబ్ది పొందినట్లు తేలింది.

# అందరికీ ఆదర్శనీయం

- మెడిసిన్ విద్యార్థి చదువుకి BLR చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందజేత



జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గం లో సీటు సాధించిన పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ కి చెందిన గోపి శెట్టి చెన్న కేశవుల కుమారుడు శశి కుమార్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం జరిగింది. మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న BLR చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కేసీఆర్ చేతుల మీదుగా ఎర్ర వెల్లి ఫాం హౌస్ లో 60 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సేవా రత్న జాతీయ అవార్డు ను అందుకున్న మాద గోవర్ధన్ గౌడ్

జయభేరి, పీ ఏ పల్లి :

సేవా రత్న జాతీయ అవార్డు 2024 సంవత్సరమునకు గాను పి.ఏ.పల్లి మండలం. అక్కంపల్లి గ్రామానికి చెందిన మాద గోవర్ధన్ గౌడ్ అందుకున్నాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో నుండే డా.బి.ఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద లను ఆదర్శం గా తీసుకొని సామాజిక సేవా దృక్పథంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అయిన చదువు వెలుగు, జన్మభూమి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,మొక్కల పెంపకం, పల్స్ పోలియో మొదలగు వాటిలో చురుకుగా పాల్గొన్నాడు. కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాడు , మహిళా సాధికారత,యువత సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన మొదలగు అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేది.పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం తగు సహాయం అందించడంలో ముందు ఉండేది.వృద్ధులకు ,పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది, మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వాహణ మొదలగు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసినాడు. బహుజన సాహిత్య అకాడమీ (బీ .ఎస్ .ఏ) గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి సేవా రత్న జాతీయ అవార్డు కు ఎంపిక చేసినారు,హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7 వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది డెలిగేట్స్ హాజరు అయినారు. అవార్డు అందజేసిన వారి తో పాటు బీ .ఎస్ .ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతం , రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ... నా యొక్క సేవలను గుర్తించి అవార్డు అందజేసిందుకు బీ .ఎస్ .ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ కు డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మేము సద్గురు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినాము దాని ద్వారా మాయొక్క సేవలను విస్తృతం చేస్తామని తెలిపారు.



## అంగరంగ వైభవంగా ముగిసిన వార్షికోత్సవం

- పండుగ వాతావరణాన్ని కల్పించిన షిరిడి సాయిబాబా దేవాలయం

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నేటికీ 18 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, దేవరకొండ భక్తజన కోటి సమక్షంలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. షిరిడి సాయిబాబాకి అభిషేకం, హోమం, లక్ష పుష్పార్చన, మహామంగళహారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వార్షికోత్సవం సందర్భంగా షిరిడి సాయిబాబా దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి, కార్యక్రమాన్ని ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ సభ్యుల తరపున అభినందనలు తెలిపారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి
- గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్



జయభేరి, దేవరకొండ :

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ అష్టదశ వార్షికోత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, షిరిడి సాయిబాబా దేవాలయ చైర్మన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వర్త్య దేవేందర్ నాయక్, గార్లపాటి జితేందర్ గుప్తా, పానుగంటి మల్లయ్య, ఇల్లందుల బుచ్చి రాములు, చిలువేరు చంద్రమౌళి, ఇమ్మడి భద్రయ్య, చీదెళ్ళ వెంకటేశ్వర్లు,వాస వెంకటేశ్వర్లు, గార్లపాటి దామోదర్, రామాచారి, అల్వాల్ రెడ్డి, యచ్చా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్

- నియోజకవర్గంలో నెలకొన్న పెండింగ్ సమస్యలను కలెక్టర్ కు విన్నవించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



జయభేరి, జూన్ 27:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ గౌతం దృష్టికి తీసుకువచ్చారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల కొరకు మరియు నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. ఇక అల్వాల్ లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించినా ఆ స్థలం వాళ్లకు అందజేయలేదని అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎంఎంటీఎస్ రెండో ఫేస్ లో ఇండ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు ఇవ్వలేదని, అదేవిధంగా నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇక అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్ కు మార్చాలని, వాజ్ పేయి నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ , ఇంటర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు, అంతేకాక స్మశాన వాటికల సమస్యలు, నూతనంగా నిర్మించబోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు సంబంధించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని కోరారు . ముఖ్యంగా మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని చెరువులు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దీనిపై కలెక్టర్ గౌతమ్ సానుకూలంగా స్పందిస్తు సాధ్యమైనంత తొందర్లోనే ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం, జీ కే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, అరుణ్ రావు, కరమ్ చంద్, డొల్లి రమేష్, ఢిల్లీ పరమేష్, మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్దన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ్, తినకరన్ మరియు మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని ఆయా రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించాలని విన్నపం

- అల్వాల్ పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు బీజేపీ నేతల వినతి పత్రం సమర్పణ
- సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన...



జయభేరి, జూన్ 27:

మేడ్చల్ జిల్లా అల్వాల్ సర్కిల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అల్వాల్ పరిధిలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం సర్కిల్ పరిధిలోని బిజెపి నేతలు మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం అల్వాల్ సర్కిల్ పరిధిలోని కార్యాలయంలో సర్కిల్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి డిప్యూటీ తహసిల్దార్ రోజాకి వినతి పత్రం అందజేశారు. కాగా వల్లబ్ నగర్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అల్వాల్ ప్రాంతానికి తరలించాలని వారు విన్నవించారు. విద్యుత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఈ సేవ కార్యాలయం, జల మండలి కార్యాలయం, తపాలా కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రి, రైతు బజార్ అన్ని కార్యాలయాలు అల్వాల్ మండలంలోనే ఉన్నప్పటికి రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎక్కడో హైదరాబాద్ జిల్లాలో 13 కి.మీ దూరాన ఉందని వాపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు గడిచినా రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలించలేక పోవడం శోచనీయమని నేతల అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అల్వాల్ మండలంలో వెంటనే ఏర్పాటు చేయాలని , అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలని బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పిచారు. ఈ కార్యక్రమంలో దండుగుల వెంకటేష్, మల్లికార్జున గౌడ్, శేఖర్, రవి కిరణ్, అజయ్ రెడ్డి, నిమ్మ కృష్ణారెడ్డి, మల్లికార్జున్ యాదవ్, మురళి గోపి, లక్ష్మణ్ శ్రీనివాస్, ప్రదీప్, గణేష్, నాగేష్ గౌడ్, పర్వతాలు, అజిత్ సాయి, వీణగౌడ్, పద్మిని తదితరులు పాల్గొన్నారు.



## పైలెట్ కొర్ర అరవింద్ చౌహాన్ కు ఘనంగా సన్మానం



జయభేరి, దేవరకొండ :

పట్టణంలోని అయ్యప్ప నగర్ లోని సెంటిమెరిస్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండ మండలంలోని గన్య నాయక్ తండ,గ్రామ పంచాయతీకి చెందిన కొర్ర కుమార్ బుజ్జి పుణ్య దంపతుల కుమారుడు కొర్ర అరవింద్ చౌహాన్ పైలెట్ ఉద్యోగం పొందినందున సెంటిమెరిస్ హై స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ నక్షత్ర మేడం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన పైలెట్ ఉద్యోగం పొందిన కొర్ర అరవింద్ చౌహాన్ ను శాలువాతో సత్కరించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ నక్షత్ర మేడం ను శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో నివసించే అరవింద్ తల్లిదండ్రులు. దేవరకొండ లో గల సెంటి మేరీ స్కూల్లో తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షన పరంగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తున్నందుకు సెంటిమెరిస్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలను అభినందించారు. భవిష్యత్తులో ఈ స్కూల్లో పిల్లలు దేశానికి ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని కోరారు. అరవింద్ చౌహాన్ ఉద్యోగ బాధ్యతతో పాటు సమాజానికి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ల కృష్ణచారి,మునిని సత్యం, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మచారి, కొర్ర కిషన్ నాయక్, వనం బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపకుల దరఖాస్తుల స్వీకరణ



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 202425 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రమావత్ రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీలో 55% మార్కులు ఉన్నవారు అర్హులు అని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు ఉన్నవారు నెట్ / సెట్ /పిహెచ్. డి మరియు బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఖాళీల వివరాలు ఇంగ్లీష్ 1,తెలుగు 1, జువాలజీ 1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ 1, ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారాలను కళాశాల కార్యాలయంలో ఈ నెల(03/07/2023) వ తేది సాయంత్రం 4: 30గంటల లోపు అందజేయాలని తెలిపారు. ఇంటర్వ్యూ తేదీలు, సమయము, ఇంటర్వ్యూ స్థలం, ఇతర వివరాలను అభ్యర్థులకు చరవాణి ద్వారా తెలుపుతామని అన్నారు.

## రైతు దారుణ హత్య

జయభేరి, మెదక్:

మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ శివారులో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు పోలం గట్టు పంచాయతీ ముదిరి హత్యకు దారి తీసింది. పక్కపొలానికి చెందిన చేపూరి రమేష్, తన కుటుంబికులతో కలిసి గురువారం ఉదయం 10 గంటల సమయంలో, రాళ్లు కట్టెలతో రాఘుల అశోక్ (55) అనే రైతును దారుణంగా హతమార్చారు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. .



# సీత రామ మోటార్ల ట్రైల్ రన్ సక్సెస్

- 14000 కోట్ల తో ప్రాజెక్టు నిర్మాణం
- పది లక్షల ఎకరాలకు సాగు నీరు
- ఈ ఏడాది వైరా ప్రాజెక్టు వరకు నీళ్లు

**జయభేరి, ఖమ్మం:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల చేసేందుకు ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు మోటార్ల ట్రైయిల్ రన్ గటగా రాత్రి సక్సెస్ అయింది. గత వారం రోజుల నుంచి సీతారామ ప్రాజెక్టు మోటార్లని రన్ చేయడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చింది .సీతారామ ప్రాజెక్టు సక్సెస్ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 17 వేల కోట్ల రూపాయలు అంచనా తో పది లక్షల ఎకరాలకి సాగునీటి ని అందించేందుకు కోసం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు గత ప్రభుత్వ హయాంలో చేపట్టారు .ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆటుపోటులను ఎదుర్కొంది. గత ప్రభుత్వంలో ఏడు వేల కోట్ల రూపాయలని సీతారామ ప్రాజెక్టు కోసం వ్యయం చేశారు. అయితే ఇప్పటికే కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యగా ఉంది .ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం కూడా మోటార్లు సిద్ధం అయినప్పటికీ ఇంకా కాలువలు నిర్మాణం పూర్తి కాలేదు. అయితే కొంతమేరకు కాలువల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఏనుకూర్ నుంచి వైరా వరకు మరో కాలువని 90 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నారు . ఈ కాలువ నిర్మాణం ఆగస్టు నెలకి పూర్తి అవుతుంది. ఇది పూర్తి అయితే గోదావరి నుంచి సీతారామ ఎత్తి పోతల పథకం ద్వారా సాగునీటిని మోటార్ల ద్వారా తీసుకొని వైరా వరకు సాగునీరు వస్తుంది. వైరా రిజర్వాయర్ నుంచి నాగర్జున సాగర్ కాలువల ద్వారా సత్తుపల్లి వరకు సాగునీటిని అందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సారించి మంత్రి అయిన దగ్గర నుంచి నిరంతరం సీతారామ ప్రాజెక్టు కోసం నిర్మాణం కోసం పూర్తి చేసేందుకు అధికారులు వెంట పడటం జరిగింది. ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు సంబంధించి మోటార్ల ట్రైలరింగ్ గత రాత్రి అశ్వాపురం మండలం పీజీ కొత్తూరు వద్ద సక్సెస్ అయింది. ముందుగా ప్రాజెక్టు నిర్మాణాన్ని 13 వేల కోట్ల కి టెండర్లు పిలిచినప్పటికీ ఆ తర్వాత నిర్మాణ వ్యయం పెరగడంతో మొత్తం 17 వేల కోట్లకి పెరిగింది ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలకు భద్రాద్రి జిల్లాలో మూడు లక్షల ఎకరాలకి మహబూబాద్ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకి సాగునీరు అందనుంది

# పంపు హౌస్ వద్ద గోదావరి జలాలను నెత్తిన చల్లుకున్న మంత్రి తుమ్మల



**జయభేరి, భద్రాద్రి:**

సీతారామ ప్రాజెక్టు సక్సెస్ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గోదావరి జిల్లాలో ఖమ్మం జిల్లాలో సాగు ఇవ్వాలన్నది నా కోరిక. ఇదినాకు భగవంతుడు ఇచ్చిన అవకాశం . సీతారాం కు భూమి ని ఇచ్చిన రైతులు అభినందనీయులు.. అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారు. భూములు ఇచ్చిన వారికి అధికారులందరికీ పాదాభివందనాలు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా ఈ వర్షా కాలంలోనే లక్షన్న ఎకరాలకి సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వం పట్టుదలగా వుంది. ఏనుకూరు లింకు కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి సాగు నీరు ఇస్తాం. లంక సాగర్ ప్రాజెక్టు ద్వారా సాగర ఆయకట్టు కాకుండా మధ్యలో చెరువులు అన్నిటిని నింపి సాగునీరు అందిస్తాం. ఈ ఏడాది గోదావరి నీళ్లు ఖమ్మం జిల్లాలకు అందిస్తాం. నా జీవిత కోరిక గోదావరి జలాలు ఇవ్వడమే. ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చినప్పుడు కొద్దిగా డబ్బులు ఇస్తే డబ్బులతో మూడు పంపు హౌస్ లు పూర్తి చేస్తామని చెప్పాం రేవంత్ రెడ్డి నిధులు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు హామి ఇచ్చి నెరవేర్చారు.. మొత్తం ఆరు మోటర్లు ఉన్నాయి 9,000 క్యూసెక్కుల నీటిని ఇస్తున్నాం. మొదటి లెఫ్ట్ ఇరిగేషన్ బిజీ కొత్తూరు సెకండ్ లిఫ్ట్ పుసుగూడెం మూడవది కమలాపురం. నెలరోజుల్లోనే మూడు పంపు హౌస్ లు పూర్తి చేసి ట్రయిల్ రన్ చేస్తాం. ఎన్కూరు వరకు నీటిని అందించే విధంగా అధికారులు కృషి చేయాలి . మెయిన్ కెనాల్ పూర్తి చేస్తాం. వైరా ప్రాజెక్టుకి ఈ సంవత్సరం నీళ్లు పంపించే ఏర్పాటుగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జలాలకు నమస్కరించారు. గోదావరి జలాలను నెత్తిన చల్లుకున్నారు

# భర్తను హతమార్చిన భార్య

**జయభేరి, సంగారెడ్డి:**

చౌటకూర్ మండలం సుల్తాన్ పూర్ లో దారుణం జరిగింది.అర్ధరాత్రి మద్యం మత్తులో కన్న కూతుర్ని తండ్రి లైంగికంగా వేధించాడు. గమనించిన తల్లి వేధింపులు తట్టుకోలేక ఆగ్రహంతో భర్తని గొడ్డలితో నరికి హత్య చేసింది. తల్లి కూతుళ్లు పుల్కల్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులకు ఆగస్టు వరకు గడువు

- ఈలోపే లబ్ధిదారులకు అందిస్తాం..
- హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం..

**జయభేరి, హైదరాబాద్:**

లబ్ధిదారులకు అందిస్తాం. హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం. హైదరాబాద్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల గడువు ముగుస్తోందన్న వాదనలో నిజం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన లబ్ధిదారులకు వాటిని అందిస్తామని తెలిపింది. ఇప్పటికే 71 చెక్కులను పంపిణీ చేసినట్లు హైకోర్టు దృష్టికి తెచ్చింది. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కుల కాలపరిమితి ఈనెల 27తో ముగియనున్నందున వాటి పంపిణీకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం మరోసారి జస్టిస్ సూరేపల్లి నందా ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదిస్తూ ఈ చెక్కులకు ఆగస్టు వరకు సమయం ఉందని తెలిపారు. ఒక్క చెక్కు కూడా మురిగిపోదని, లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని ఏఏజీ కోరడంతో తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా వేసింది.

# కేసీసీతో 3 లక్షల రుణసౌకర్యం

**జయభేరి, హైదరాబాద్, జూన్ 27:**

వ్యవసాయాభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వం రైతులకు చాలా సౌకర్యాలు కల్పిస్తోంది. వ్యవసాయం చేసే సమయంలో రైతులు ఎదుర్కొనే కీలక ఇబ్బంది.. పెట్టుబడికి అవసరమైన డబ్బు. సకాలంలో డబ్బు సర్దుబాటు కాక, ఆర్థిక సమస్యల వల్ల రైతులు కాడిని వదిలేస్తున్నారు. దీనికి పరిష్కారంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. దీని ద్వారా, రైతులు చాలా తక్కువ వడ్డీకి స్వల్పకాలిక రుణం పొందొచ్చు.వ్యవసాయ కార్యకలాపాల్లో ఆర్థిక సాయం అందించేందుకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద వ్యవసాయదార్లకు 4 శాతం వడ్డీ రేటుతో (పావలా వడ్డీ రుణం) రూ. 3 లక్షల వరకు బ్యాంక్ లోన్ లభిస్తుంది. రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకునే అప్పులతో పోలిస్తే ఈ రుణం చాలా చౌక. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద రైతులు సులభంగా రుణాలు పొందుతారు. కర్షకులను వడ్డీ వ్యాపారుల బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. KCC ఉన్న రైతులకు రుణంతో పాటు మరికొన్ని సౌకర్యాలు కూడా లభిస్తాయి. KCC హోల్డర్‌కు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉన్న రైతు మరణిస్తే, బీమా కంపెనీ నుంచి అతని కుటుంబానికి రూ. 50,000 వరకు ఆర్థిక సాయం అందుతుంది. ఒకవేళ ఆ రైతు శాశ్వత అంగవైకల్యానికి గురైనా రూ. 50,000 వరకు సాయం లభిస్తుంది. ఇతర నష్టాలకు రూ. 25,000 వరకు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డుతో పాటు రైతులకు





పొదుపు ఖాతా, స్మార్ట్ కార్డ్, డెబిట్ కార్డ్ అందిస్తారు. ఆ ఖాతాలో చేసే పొదుపుపై వడ్డీ వస్తుంది. తీసుకున్న లోన్‌ను తిరిగి చెల్లించే విషయంలోనూ KCC కార్డ్ హోల్డర్‌కు కొన్ని సౌలభ్యాలు ఉంటాయి. రుణం తిరిగి చెల్లించడానికి రైతుకు 3 సంవత్సరాల వరకు సమయం లభిస్తుంది.

**కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి ఇస్తారు?**

- వ్యవసాయ భూమి యజమానులు (ఆ భూమిని వీళ్లు సాగు చేస్తుండాలి)
- కౌలు రైతులు
- మత్స్యకారులు
- ఆక్వా రైతులు
- రైతు సంఘాల (గ్రూప్‌లోని వ్యక్తులు (వ్యవసాయం చేస్తున్న వ్యక్తులై ఉండాలి)
- గొర్రెలు, కుందేళ్లు, మేకలు, పందులు, పక్షులు, కోళ్ల పెంపకం రైతులు
- పశు పోషణ వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో ఉన్న రైతులు లేదా పాడి రైతులు
- కిసాన్ క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే రైతు వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలి, 75 సంవత్సరాలకు మించకూడదు.

**అవసరమైన పత్రాలు**

- దరఖాస్తు ఫారం
- ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వ్యక్తిగత గుర్తింపు డాక్యుమెంట్. ఇవి దరఖాస్తుదారు ప్రస్తుత చిరునామాతో ఉండాలి
- భూమి పత్రాలు
- దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో
- బ్యాంక్ కోరిన సెక్యూరిటీ పత్రాలు
- కిసాన్ క్రెడిట్ కార్డ్ కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి
- KCC పథకం ప్రయోజనాలను పొందేందుకు, రైతులు కోరుకున్న బ్యాంక్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.
- హోమ్‌పేజీలో కనిపించే ఆప్షన్స్ నుంచి కిసాన్ క్రెడిట్ కార్డ్ ఆప్షన్ ఎంచుకోండి.

**అప్లై బటన్ మీద క్లిక్ చేయండి.**

- ఇప్పుడు, స్క్రీన్ మీదకు ఒక దరఖాస్తు ఫారం వస్తుంది.
- అక్కడ అడిగిన వివరాలన్నీ నింపి, సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయండి.
- మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ ధృవీకరించుకుంటుంది.
- అన్నీ సరిగా ఉంటే, కొన్ని రోజుల్లో KCC జారీ అవుతుంది.
- ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు కోసం... మీరు కోరుకున్న బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి KCC అప్లికేషన్ ఫారం నింపండి.
- ఆ ఫారానికి, అవసరమైన రుజువు పత్రాలు జత చేసి బ్యాంక్‌లో సమర్పించండి.
- మీ దరఖాస్తును బ్యాంక్ ప్రాసెస్

# భారతదేశంలోనే అతిపెద్ద విద్యార్థి వ్యవస్థాపక శిఖరాగ్ర సదస్సు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 27:**

భారతదేశం అంతటా 300 మంది విద్యార్థులు TYE గ్లోబల్ కాన్ఫరెన్స్ 2024లో పాల్గొన్నారు. గురువారం నగరంలో విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఈ విషయాన్ని TiE హైదరాబాద్ వెల్లడిస్తూ, TiE హైదరాబాద్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సదస్సు ప్రత్యేకంగా నిర్వహించబడిందని అన్నారు. ఈ సదస్సు హైదరాబాద్, సిలికాన్ వ్యాలీ రెండింటిలోనూ జరిగిన మొట్టమొదటి ద్వంద్వ సెమీఫైనల్‌గా గుర్తించబడింది, యువత వ్యవస్థాపకత పట్ల TYE యొక్క ప్రపంచ నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఎంట్రప్రెన్యూర్‌షిప్ ప్రముఖంగా మారుతున్న ఈ కాలంలో విద్యార్థులలో వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రేరేపించడం ఈ సదస్సు లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా 582 మిలియన్లకు పైగా వ్యవస్థాపకులు, రాబోయే సంవత్సరాల్లో వేగవంతమైన వృద్ధిని అంచనా వేయడంతో,



ఈ చొరవ గతంలో కంటే చాలా సందర్భోచితమైనది. ఈ కాన్ఫరెన్స్ 9 నుండి 12వ తరగతి విద్యార్థులకు భారతదేశం అంతటా నిష్ణాతులైన వ్యాపార నాయకులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలతో నెట్‌వర్క్ చేయడానికి అసమానమైన అవకాశాలను అందించింది.



# జులై 4 నుంచి ఈఏపీసెట్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం..

- ఈ సర్టిఫికెట్లు తప్పనిసరి!

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 202425 విద్యా సంవత్సరానికి బీఈ/బీటెక్/ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జులై 4వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కొత్త షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జులై 4వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 202425 విద్యా సంవత్సరానికి బీఈ/బీటెక్/ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జులై 4వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి కొత్త షెడ్యూల్‌ను కూడా ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జులై 4వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. మొత్తం మూడు విడతల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. జులై 4 నుంచి 23 వరకు తొలిదశ, జులై 26 నుంచి ఆగస్టు 2 వరకు రెండోదశ, ఆగస్టు 8 నుంచి ఆగస్టు 15 వరకు చివరిదశ కొనసాగనుంది. కాగా మే 7 నుంచి 11వ తేదీ వరకు తెలంగాణ ఈఏపీసెట్ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించగా.. మే 18న పలితాలు విడుదలయ్యాయి. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 89.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఈ కింది ధ్రువపత్రాలను తమతోపాటు తీసుకురావల్సి ఉంటుంది. అవేంటంటే..

**తొలిదశ కౌన్సెలింగ్**

జులై 4 నుంచి జులై 12వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
జులై 6 నుంచి జులై 13వ వరకు ధ్రువపత్రాల పరిశీలన
జులై 8 నుంచి జులై 15 వరకు ఆప్షన్ల ఎంపిక
జులై 15న ఆప్షన్ల ఫ్రీజింగ్
జులై 19న సీట్ల కేటాయింపు
జులై 19 నుంచి జులై 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్

**రెండోదశ కౌన్సెలింగ్**

జులై 26న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
జులై 27న ధ్రువపత్రాల పరిశీలన
జులై 27 నుంచి 28 వరకు ఆప్షన్ల ఎంపిక
జులై 28న ఆప్షన్ల ఫ్రీజింగ్
జులై 31న సీట్ల కేటాయింపు
జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్

**మూడోదశ కౌన్సెలింగ్**

ఆగస్టు 8న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
ఆగస్టు 9న ధ్రువపత్రాల పరిశీలన
ఆగస్టు 9 నుంచి ఆగస్టు 10 వరకు ఆప్షన్ల ఎంపిక
ఆగస్టు 10న ఆప్షన్ల ఫ్రీజింగ్
ఆగస్టు 13న సీట్ల కేటాయింపు
ఆగస్టు 13 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్
కౌన్సెలింగ్‌కు తీసుకురావల్సిన సర్టిఫికెట్లు ఇవే..
పదో తరగతి మర్క్స్ మెమో
ఇంటర్మీడియట్ మార్కుల మెమో
ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్ (టీసీ)
స్టడీ సర్టిఫికెట్
లేటెస్ట్ ఇన్‌కం సర్టిఫికెట్
కుల ధ్రువీకరణ సర్టిఫికెట్
తెలంగాణ ఈఏపీసెట్ 2024 హాల్‌టికెట్
తెలంగాణ ఈఏపీసెట్ 2024 ర్యాంక్ కార్డు
ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు

# బీజేపీ వైపు ఎమ్మెల్యేలు చూస్తున్నారా..?

- కషాయదళంలో చేరేవారికి అడ్డంకులేంటి ?

**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ?

తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారధి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డికి జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జీగా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్టానికి దూరంగా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని మరికొందరు గుర్తు చేస్తున్నారు.





రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న కాషాయ దళానికి పార్టీలో నెలకొన్న స్తబ్ధత కొంత ఇబ్బందికరంగా మారింది. పార్టీ అధిష్టానం త్వరితగతిన నిర్ణయం ప్రకటిస్తే, లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకునేపనిలో పడింది. ఈ సందర్భంలో బీజేపీ ఏం చేయబోతుంది..? ఆపరేషన్ ఆకర్ష్ చేపడతారా ? లేదా ? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ స్థానంలో నిలబడాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ పెట్టుకున్న టార్గెట్ అచీవ్ చేయడానికి ఇది క్లిష్ట సమయమనే చెప్పవచ్చు. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన 35 శాతం ఓట్లను కాపాడుకోవడం బీజేపీ ముందున్న సవాల్ . పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి బీజేపీ సిద్ధాంతాలు, మోదీ నాయకత్వంపై నమ్మకమున్న వారు పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని ఇప్పటికే రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఐదారుగురు బీజేపీలోకి వస్తారని జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే బీజేపీ ఫోకస్ మాత్రం ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ మీద లేదనే చెప్పాలి. కొత్త అధ్యక్షుడు వచ్చాక ఆయన చూసుకుంటారులే అన్నట్లు మిగతా నేతలు ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరలేని పరిస్థితి ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ జెండా వైపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరాలంటే మాత్రం వారికి ఓ కండిషన్ అడ్డు వస్తోంది. ఎమ్మెల్యేలు బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాలనేది పార్టీ కండిషన్. గతంలో కమలం పార్టీలో చేరిన వారంతా అలానే వచ్చి బై ఎలక్షన్ ఎదుర్కొన్నవారే. మరీ ఇప్పుడు ఆ కండిషన్ కు కాస్త బ్రేక్ ఇస్తుందా లేక రాజీనామా చేసి రావాల్సిందే అంటుందా అన్న ప్రశ్న కూడా బీజేపీ వైపు చూసే నేతలను సందిగ్ధంలో పడేసింది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌ను ఎలా చూస్తుందో వేచి చూడాలి..!




# మరో అడుగుదూరంలో..

- సెమీస్‌లో ఇంగ్లండ్‌పై భారత్ ప్రతీకార విజయం
- అక్షర్, కుల్దీప్ స్పిన్ తంత్రం ఇంగ్లండ్ 103 ఆలౌట్
- రాణించిన రోహిత్, సూర్యకుమార్

టీ20 ప్రపంచకప్‌లో సరిగ్గా పదేండ్ల తర్వాత భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. సుదీర్ఘ కలను సాకారం చేసుకునే క్రమంలో రోహిత్‌సేన టైటిల్‌ను ముద్దాడేందుకు మరో అడుగుదూరంలో నిలిచింది. సరిగ్గా రెండేండ్ల క్రితం మెగాటోర్నీలో తమకు ఎదురైన పరాజయానికి ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. వర్షం అంతరాయం మధ్య సాగిన సెమీస్ పోరులో డిఫెండింగ్ చాంపియన్‌ను మట్టికరిపిస్తూ రోహిత్‌సేన విజయఢంకా మోగించి సఫారీలతో ఆఖరి పోరుకు సిద్ధమైంది. రోహిత్, సూర్యకుమార్ సాధికారిక ఇన్నింగ్స్‌తో కదంతొక్కారు. ఇంగ్లిష్ బౌలర్లను ఇరుగదీస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. కోహ్లీ, పంత్, దూబే విఫలమైనా..ఆఖర్లో పాండ్యా చెలరేగడంతో పోరాడే స్కోరు అందుకుంది. లక్ష్యఛేదనలో అక్షర్‌పటేల్, కుల్దీప్ స్పిన్ తంత్రంతో ఇంగ్లండ్ స్వల్ప స్కోరుకే కుప్పకూలింది. బ్రూక్, బట్లర్ మినహా అందరూ విఫలమయ్యారు.

ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. గురువారం పలుమార్లు వర్షం అంతరాయం మధ్య ఆగుతూ సాగిన మ్యాచ్‌లో 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన ఇంగ్లండ్..భారత్‌ను బ్యాటింగ్‌ను ఆహ్వానించింది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో మైదానం చిత్తడిగా మారడంతో ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్..లక్ష్యఛేదన వైపు మొగ్గుచూపాడు.

కెప్టెన్ రోహిత్‌శర్మ(39 బంతుల్లో 57, 6ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు సూర్యకుమార్‌యాదవ్(36 బంతుల్లో 47, 4ఫోర్లు, 2సిక్స్‌లు) రాణించడంతో టీమ్‌ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 171/7 స్కోరు చేసింది. మిడిలార్డర్‌లో హార్దిక్‌పాండ్యా(23) ఫర్వాలేదపించగా, దూబే(0), పంత్(4), కోహ్లీ(9) ఘోరంగా నిరాశపరిచారు. క్రిస్ జోర్డాన్(3/37)కు మూడు వికెట్లు దక్కాయి. లక్ష్యఛేదనలో స్పిన్నర్లు అక్షర్‌పటేల్(3/14), కుల్దీప్‌యాదవ్(3/19) ధాటికి ఇంగ్లండ్ 16.4 ఓవర్లలో 103 పరుగులకు కుప్పకూలింది. అక్షర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

హిట్‌మ్యాన్ రోహిత్..మెగాటోర్నీలో తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఓవైపు విరాట్ కోహ్లీ వరుస వైఫల్యాలతో ఇబ్బందిపడుతున్న వేళ..నాయకునిగా జట్టు బ్యాటింగ్ భారాన్ని భుజాన వేసుకున్నాడు. తాను ఎదుర్కొన్న రెండో బంతినే బౌండరీగా మలిచిన రోహిత్..ఎక్కడా వెనుకకు తగ్గలేదు. మరో ఎండ్‌లో టోప్లే బౌలింగ్‌లో కండ్లు చెదిరే సిక్స్‌తో టచ్‌లోకి వచ్చినట్లు కనిపించిన కోహ్లీ ఆ మరుసటి బంతికే క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు.

ఆ తర్వాత వచ్చిన పంత్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. భారీ షాట్ ఆడబోయిన పంత్..బెయిర్‌స్టో క్యాచ్‌తో ఔటయ్యాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా..రోహిత్ తన జోరు తగ్గించలేదు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 46/2 స్కోరు చేసింది. బౌలర్ ఎవరన్నది లెక్కచేయని నైజంతో హిట్‌మ్యాన్ బౌండరీలతో చెలరేగడంతో స్కోరు ఊపందుకుంది.

మరోవైపు సూర్యకుమార్ కూడా బ్యాటు ఝులిపించడంతో పరుగుల రాక సులువైంది. కరాన్ 13వ ఓవర్‌లో సూపర్ సిక్స్‌తో రోహిత్ 36 బంతుల్లో రోహిత్ అర్ధసెంచరీ మార్క్ అందుకుంది. అయితే మరుసటి ఓవర్‌లోనే కెప్టెన్ రషీద్ బౌలింగ్‌లో రోహిత్ ఔటయ్యాడు. దీంతో మూడో వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. అదే దూకుడు కొనసాగిస్తాడనుకున్న సూర్యకుమార్ కూడా రోహిత్‌ను అనుసరించడంతో ఒకింత మందగించింది. ఆఖర్లో పాండ్యా, జడేజా బ్యాటింగ్‌తో భారత్ పోరాడే స్కోరు అందుకుంది.

లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్ దూకుడు కనబరిచేందుకు ప్రయత్నించింది. అర్ష్‌దీప్‌సింగ్ వేసిన మూడో ఓవర్లో బట్లర్ మూడు ఫోర్లతో తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన అక్షర్‌పటేల్ తొలి బంతికే బట్లర్‌ను బోల్తా కొట్టించాడు. షాట్ ఆడే క్రమంలో కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇక్కణ్నుంచి ఇంగ్లండ్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుంది. సాల్ట్(5)ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేయగా, బెయిర్‌స్టో(0)ను అక్షర్..డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి ఇంగ్లండ్ 39/3 చేసింది.

అప్పటికే పిచ్‌పై పూర్తి అవగాహనకు వచ్చిన కెప్టెన్ రోహిత్..స్పిన్నర్లతో ఇంగ్లండ్ పనిపట్టాడు. మరో ఎండ్‌లో కుల్దీప్ చెలరేగడంతో మొయిన్ అలీ(8), కరాన్(2), బ్రూక్, జోర్డాన్(1) వెంటవెంటనే నిష్క్రమించారు. స్పిన్నర్ల విజృంభణతో ఇంగ్లండ్ బ్యాటర్లు కనీసం క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆర్చర్‌తో సమన్వయ లోపంతో లివింగ్‌స్టోన్(11), రషీద్(2) రనౌట్ అయ్యారు. ఆర్చర్(21) పోరాడినా ఫలితం లేకపోయింది.

**సంక్షిప్త స్కోర్లు:**
భారత్: 20 ఓవర్లలో 171/7(రోహిత్ 57, సూర్యకుమార్ 47, జోర్డాన్ 3/37, రషీద్ 1/25).
ఇంగ్లండ్: 16.4 ఓవర్లలో 103 ఆలౌట్ (బ్రూక్ 25, బట్లర్ 23, కుల్దీప్ 3/19, అక్షర్‌పటేల్ 3/23)



# ఆ క్రికెటర్‌తో బ్రేకప్ వల్లే..


- ఓ మాజీ క్రికెటర్ తో బ్రేకప్ తర్వాత తాను 9 ఏళ్లుగా ఎవరితోనూ సెక్స్ చేయలేదని నటి పాయల్ ఘోష్ షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆ క్రికెటర్ ఎవరో కాదు ఇర్ఫాన్ పఠాన్.

నటి పాయల్ ఘోష్ మరోసారి వార్తల్లో నిలిచింది. రెండేళ్ల కిందట డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ పై రేప్ ఆరోపణలు చేసిన ఆమె.. ఇప్పుడు ఇర్ఫాన్ పఠాన్ తో డేటింగ్, 9 ఏళ్లుగా సెక్స్ చేయలేకపోవడంపై ఇన్‌స్టాగ్రామ్ లో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.

పాయల్ ఘోష్ తాను ఇర్ఫాన్ పఠాన్ తో చాలా కాలం పాటు డేటింగ్ చేసినట్లు వెల్లడించింది. పఠాన్ తో బంధం పెళ్లి వరకు ఎందుకు వెళ్లలేదో చెబుతూనే.. ఆ బ్రేకప్ తర్వాత 9 ఏళ్లుగా తాను ఎవరితోనూ సెక్స్ చేయలేదని ఆమె చెప్పడం విశేషం. ఇర్ఫాన్ తో బ్రేకప్ తర్వాత ఎవరితోనూ కలవలేదు. నిజానికి ఇది ఎవరూ నమ్మకపోవచ్చు. కానీ ఇది నిజం అని పాయల్ తన ఇన్‌స్టా పోస్టులో వెల్లడించింది.

ఎంతో మంది పెద్ద వాళ్లు తనతో పడుకోవడానికి ప్రయత్నించారని, కానీ తనకు మాత్రం సెక్స్ అంటే ఓ పూజించదగినది అని పాయల్ అంటోంది. ఈ పోస్టు చూసి చాలా మంది ఆమెను ట్రోల్ చేస్తున్నారు. ఇర్ఫాన్ పఠాన్ సాంప్రదాయ కుటుంబం వల్లే అతనితో తాను బ్రేకప్ కావాల్సి వచ్చిందని కూడా పాయల్ చెప్పింది. 2016 ఏడాదికి తామిద్దరం కలిసి వెల్కమ్ చెప్పినట్లు కూడా తెలిపింది. ఇర్ఫాన్ పఠాన్ ఆ తర్వాత సౌదీ మోడల్ సాఫా బేగ్ ని పెళ్లి చేసుకున్నాడు.

అంతకుముందు అతడు శివాంగి అనే అమ్మాయితోనూ రిలేషన్షిప్ లో ఉన్నాడు. కోల్‌కతాకు చెందిన పాయల్ ఘోష్.. కొన్ని హిందీ సినిమాల్లో నటించినా పెద్దగా సక్సెస్ కాలేకపోయింది.





# పీరియడ్స్ నొప్పులు తగ్గేదెలా..?

- మహిళ జీవితంలో పీరియడ్స్ ఒక భాగం అయిపోయాయి. ప్రతినెలా పీరియడ్స్ సక్రమంగా వస్తేనే ఆ మహిళ ఆరోగ్యంగా ఉన్నట్టు. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని ఎదుర్కోవడానికి ప్రతి మహిళా సిద్ధంగా ఉండాలి.

ప్రతి మహిళకు నెలసరులు రావడం సహజం. అలా నెలసరులు సక్రమంగా వస్తేనే వారు ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క. పునరుత్పత్తి సామర్థ్యం చక్కగా ఉందని అర్థం చేసుకోవాలి. అయితే నెలసరి సమయంలో కొంతమంది స్త్రీలు చాలా ఇబ్బంది పడతారు. వారిని నొప్పులు తీవ్రంగా వేధిస్తాయి. ఆ మూడు రోజులు అసౌకర్యంగా ఉంటుంది. రోజువారీ పనులు కూడా చేసుకోలేక పోతారు. నెలసరి సమయంలో వచ్చే నొప్పిని తట్టుకోలేక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇలా నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తట్టుకోవడానికి ముందుగానే సిద్ధపడాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆ నొప్పులు రాకుండా అడ్డుకోవచ్చు.

పీరియడ్స్ సమయంలో కొంతమందికి తీవ్రంగా నొప్పులు వస్తాయి. అలాంటివారు వాముని ఆహారంలో భాగం చేసుకోవాలి. తగ్గించడానికి వాము ఎంతగానో సహకరిస్తుంది. ఇది రక్తప్రసరణను పెంచుతుంది. అలాగే దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. నీటిలో వాము గింజలను వేసి వాటిని మరగ కాచి వడకట్టుకోవాలి. ఆ నీటిని తాగుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల నెలసరి సమయంలో కడుపు ఉబ్బరంగా అనిపించడం, తిమ్మిరిగా అనిపించడం, నొప్పిగా అనిపించడం వంటి లక్షణాలు తగ్గుతాయి.

పీరియడ్స్ సమయంలో మీరు తినే ఆహారం మీ నొప్పిని ప్రభావితం చేస్తుంది. కాబట్టి కొన్ని ప్రత్యేక ఆహారాలు తినడం వల్ల నెలసరి నొప్పులు తగ్గడానికి అవకాశం ఉంది. నెలసరి సమయంలో పంచదారతో చేసిన ఆహారాలను తినడం మానేయండి. అలాగే ప్రాసెస్ చేసిన ఆహారాలను దూరంగా పెట్టాలి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, పాలకూర వంటి ఆకుకూరలు, చేపలు తినడం వల్ల నెలసరి నొప్పులు తక్కువగా వస్తాయి.

పీరియడ్స్ సమయంలో వ్యాయామం చేయడం కాస్త కష్టమైన పని. అయితే సాధారణ నడక, సింపుల్ యోగాసనాలు చేయడానికి ప్రయత్నించండి. ఇవి రక్తప్రసరణ శరీరంలో పెంచుతాయి. ఎప్పుడైతే రక్తప్రసరణ సవ్యంగా జరిగిందో... నొప్పి దానంతట అదే తగ్గుతుంది. అలాగే ఇలా వ్యాయామం చేయడం వల్ల ఎండార్ఫిన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మూడు బూస్టర్ల ఉపయోగపడతాయి.


నెలసరి సమయంలో పొట్టలో నొప్పితో ఇబ్బంది పడేవారు. హీటింగ్ ప్యాడ్‌లను ఉపయోగించుకోవాలి. పొత్తికడుపు దిగువ బాగాన, వీపు దిగువ బాగాన హీటింగ్ ప్యాడ్లను పెట్టుకోవడం వల్ల కాస్త ఆ నొప్పి తగ్గుతుంది. హీటింగ్ ప్యాడ్ లేనివారు వేడి నీటిలో వస్త్రాన్ని ముంచి... ఆ నీటిని పిండి దానితో దిగువ పొత్తికొడుపు భాగంలో ఒత్తుకుంటూ ఉండాలి. ఇలా చేస్తే ఆ నొప్పి తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా సులువైన చిట్కా.

కేవలం నెలసరి సమయంలోనే కాదు మిగతా సమయాల్లో కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడానికి ప్రయత్నించండి. ఏ మహిళలైతే అధికంగా జంక్ ఫుడ్ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని, కారం అధికంగా ఉండే ఆహారాన్ని తింటారో... వారికి నెలసరి సమయంలో నొప్పులు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా కూడా నెలసరి సమయంలో నొప్పులు రాకుండా అడ్డుకోవచ్చు.

# మూవీభేరి

## తమిళ ఎంట్రీకి బ్రేక్

కథానాయిక జాన్వీకపూర్‌కు దక్షిణాది అంటే ప్రత్యేకమైన అభిమానం. తన తల్లి శ్రీదేవి తరహాలోనే దక్షిణాదిలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలన్నది జాన్వీకపూర్ లక్ష్యంగా చెబుతారు. అందుకే ఇటీవలకాలంలో హిందీ చిత్రాలకంటే దక్షిణాదిపైనే దృష్టి పెడుతున్నది. తెలుగులో ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు సంపాదించుకొని అందరిని ఆశ్చర్యపరిచింది జాన్వీకపూర్. అయితే ఈ అమ్మడి తమిళ ఎంట్రీకి మాత్రం అనూహ్యంగా బ్రేక్ పడింది. వివరాల్లోకి వెళితే.. తమిళంలో సూర్య కథానాయకుడిగా 'కర్ణ' పేరుతో భారీ పాన్ ఇండియా పౌరాణిక చిత్రానికి సన్నాహాలు చేశారు. రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా దర్శకుడు. ఈ చిత్రంలో జాన్వీకపూర్‌ను కీలక పాత్ర కోసం ఎంపిక చేశారు. కొద్ది రోజుల క్రితం ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా మొదలుపెట్టారు. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిసింది. అనివార్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని చిత్ర బృందం పేర్కొంది. దీంతో జాన్వీకపూర్ తమిళ ఎంట్రీకి తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది.





## ఆనందం తనలో కనిపిస్తుంది

యూత్‌లో విశేషమైన క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక డింపుల్ హయతి. ప్రస్తుతం ఆమె చేతిలో సినిమాలేం లేవు. కానీ క్రేజ్ మాత్రం ఓ రేంజ్‌లో ఉంటుంది. కారణం ఆమె అందమే. ముఖ్యంగా ఆమె ఒంపుసొంపులకు ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే. ఇన్‌స్టాలో అప్పుడప్పుడు డింపుల్ పెట్టే పోస్ట్‌లకు వ్యూస్ లక్షల్లో ఉంటాయి. రీసెంట్‌గా తను ఓ పోస్ట్ షేర్ చేసింది. 17రోజుల పాటు తీవ్రంగా కసరత్తు చేసి 3 కేజీలు బరువు తగ్గినట్టు ఈ పోస్ట్ ద్వారా పేర్కొన్నది డింపుల్ హయతి. దీనికి సంబంధించిన వీడియోను కూడా షేర్ చేసింది. 'గ్లింప్స్ ఆఫ్ హార్డ్‌వర్క్' అంటూ పైన కొటేషన్ కూడా జత చేసింది. అంతేకాదు, తన ఫిట్నెస్ ట్రైనర్ తరుణ్ శోల రాజన్‌ని తన ఫాలోవర్స్‌కీ, అభిమానులకు ఇన్‌స్టా ద్వారా పరిచయం చేసింది డింపుల్. ఈ వీడియోస్ చూసినవారంతా డింపుల్‌ను అభినందిస్తున్నారు. 17రోజుల్లో మూడు కేజీలు తగ్గడమంటే సాధారణమైన విషయం కాదని, ఆ ఆనందం తన ముఖంలో కనిపిస్తున్నదని పలువురు అభిప్రాయం వెలిబుచ్చారు.

## రాగాల వేటలో రాజాసాబ్..



దేశం మొత్తం ప్రస్తుతం 'కల్కి 2898ఏడీ' ఫీవర్‌తో ఉంది. ఎక్కడ విన్నా 'కల్కి' టాపిక్కే. వాతావరణం చూస్తుంటే ప్రభాస్ భారీ విజయాన్నే సొంతం చేసుకున్నట్టు కనిపిస్తున్నది. దీని ప్రభావం ప్రభాస్ తర్వాత సినిమాపై కచ్చితంగా ఉంటుంది. 'కల్కి 2898 ఏడీ' తర్వాత వచ్చే ప్రభాస్ సినిమా 'రాజాసాబ్'. దర్శకుడు మారుతీకి ఇది నిజంగా అగ్నిపరీక్షే. కానీ.. మారుతీ కూల్‌గా చెన్నయ్ మెరీనా బీచ్‌లో సంగీత దర్శకుడు తమన్‌తో కలిసి 'రాజాసాబ్' బాణీల కూర్పులో తలమునకలై ఉన్నారు. ఇందులో మొత్తం అయిదు పాటలు ఉండగా, ఇప్పటికే మూడు పాటలకు ట్యూన్స్ ఇచ్చేశాడు తమన్. ఇంకా రెండు పాటలే మిగిలివున్నాయి. ప్రస్తుతం ఆ ట్యూన్స్ రాబట్టే పనిలో ఉన్నారు తమన్, మారుతి. 'బాహుబలి' ఫ్రాంచైజీ తర్వాత వందలకోట్ల బడ్జెట్‌తో పాన్ ఇండియా సినిమాలు మాత్రమే చేస్తూ వస్తున్న ప్రభాస్.. కాస్త విరామం తర్వాత పూర్తిస్థాయి తెలుగు హారర్ కామెడీతో 'రాజాసాబ్' చేస్తున్నారు. ఈ సినిమాను తొలుత వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలనుకున్నారు. కానీ.. ఇంకా తీయాల్సిన షూటింగ్ చాలా ఉండటంతో వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



## గేమ్ ఛేంజర్ దాదాపు పూర్తి..

రామ్‌చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'గేమ్ ఛేంజర్' సినిమా అప్‌డేట్ వచ్చేసింది. 'ఇండియన్ - 2' ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు శంకర్ ఇచ్చిన ఓ తాజా ఇంటర్వ్యూలో 'గేమ్‌ఛేంజర్' గురించి మాట్లాడారు. ' 'గేమ్ ఛేంజర్' దాదాపుగా పూర్తయింది. ఇంకో పదిరోజుల షూటింగ్ మాత్రమే మిగిలివుంది. 'ఇండియన్2' హడావిడి ముగియగానే, 'గేమ్ ఛేంజర్' పని మొదలుపెడతా. ఫైనల్ అవుట్‌పుట్ చూసుకొని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తా. సినిమాకు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాకే విడుదల తేదీ ప్రకటిస్తాం' అని తెలిపారు శంకర్. సమకాలీన రాజకీయ సమస్యలే ప్రధాన ఇతివృత్తంగా తీసుకొని శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో తండ్రీకొడుకులైన రామ్‌నందన్, అప్పన్నలుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. అంజలి, కైరా అద్వానీ కథానాయికలుగా నటిస్తున్న ఈ సినిమాలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, సునీల్ కీలకపాత్రధారులు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com